## క్లుప్తంగా

### కంభంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



కంభంలో ప్రచారం చేస్తున్న శ్రీలత

కంభం: స్థానిక పంచాయతీ పరిధిలోని ఏబీఎం పాలెం, ఎస్పీజీపాలెంలో బుధవారం గిద్దలూరు అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్ బోడయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, హైకోర్టు న్యాయవాది దేవరకొండ వెంకట్, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, రామ్మూర్తి, హుస్సేన్‌బాషా, గంగారపు కృష్ణ, బాజిద్, మధు, ఇబ్రహీం పాల్గొన్నారు.

### మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న సభ్యులు

మార్కాపురం: శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్‌సీవీకే నిలయం (రీడింగ్ రూము) అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బుధవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుమారు 20 వేల మందికిపైగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఐ.బాలసుబ్బారావు, పి.మల్లికార్జునరావు, ఎస్. వీరబ్రహ్మం, గుంటక వెంకటరెడ్డి, మలిపెద్ది కేశవ, చక్కా మాలకొండ నరసింహారావు, నాగెళ్ల వెంకటేశ్వర్లు, ఖాన్, తడికమళ్ల బాలసుబ్బారావు, వెన్న వెంకటరెడ్డి, ఎం.మల్లికార్జున్, యక్కలి రమేష్, ఎం.మోహన్‌రెడ్డి పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. రీడింగ్ రూమ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.

### 21 మద్యం బాటిళ్లు పట్టివేత



పట్టుకున్న మద్యం బాటిళ్లతో ఎస్సై నరసింహారావు

బేస్తవారిపేట: మద్యం బాటిళ్లు అక్రమంగా అమ్ముతుండటంతో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై నరసింహారావు బుధవారం తెలిపారు. 21 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా మద్యం బాటిళ్లను అక్రమంగా నిల్వ చేసినా, అమ్ముతున్నా, నాటు సారా తయారు చేసే స్థావరాలకు సంబంధించిన సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

### జగనన్నకే ప్రజల ఆశీర్వాదం



పెద్దదోర్నాల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాటిపర్తి సుధాకర్

పెద్దదోర్నాల: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న హయంలోనే అభివృద్ధి జరిగి సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాడిపర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల పార్టీ కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కోట్లాది కుటుంబాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఏ కూటమి తొలగించలేదన్నారు. రాష్ట్రాన్ని 14 ఏళ్ల పరిపాలించానని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు కూటమిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చాడంటే, తప్పకుండా నెరవేర్చుతారనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే ఓటు వేయండని కోరుతున్న దమ్మున్న నాయకుడు జగనన్న మాత్రమేనని అన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. గతంలో ఓట్ల కోసం ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చి ఆ తరువాత విస్మరించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందని, ఇంటి వద్దకు పింఛన్లు అందకుండా చేసిన ఘనుడు కూడా అతడే అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. తన సోదరుడు చంద్రశేఖర్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, ఖాసింసా, షెక్షావలి, రమణయ్య పాల్గొన్నారు.

# చంద్రబాబువి మోసపు హామీలు

- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు



నాయుడుపల్లిలో అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తర్లుపాడు: అబద్ధపు హామీలతో 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు మరోమారు మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ఆయన హామీలు నమ్మి ఓట్లేస్తే మరోమారు మోసపోతారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం తర్లుపాడు బీసీ కాలనీ, నాయుడుపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తిత్వం చంద్రబాబులో లేదని, ప్రజలకు మేలు జరగాలంటే ప్రజలకు మంచి చేయాలనే వ్యక్తిత్వం ఉన్న జగన్‌కు మద్దతుగా నిలవాలన్నారు. మరోమారు సీఎంగా జగనన్నను చేసుకుంటే మెరుగైన పథకాలు ప్రజల ముంగిటకే అందుతాయని చెప్పారు. రానున్న ఐదేళ్లలో ఏమేమి చేయబోతున్నామో మేనిఫెస్టో ద్వారా జగనన్న ప్రకటించి ఉన్నారని, చెప్పారంటే కచ్చితంగా జగనన్న చేస్తారన్నారు. జగనన్న ఆశీస్సులతో మీ ముందుకు వచ్చాననీ, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తానని వివరించారు. తొలుత సర్పంచ్ పి.వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ వెలుగు వెంకటేశ్వర్లు, నాయకులు ఎబినేజర్, ప్రభాకర్, బ్రహ్మయ్య తదితరులు అన్నాకు ఘన స్వాగతం పలికారు.

**ఊరంతా ఏకమై అన్నాకు ఘన స్వాగతం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నాయుడుపల్లి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు గ్రామస్తులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మహిళలు దిష్టితీసి హారతులిచ్చారు. ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లిన అన్నాకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మా మద్దతు మీకే.. ఫ్యాన్ గుర్తుకే మా ఓటు..అంటూ అన్నాను ఆశీర్వదించారు. నాయకులు మందటి మల్లికార్జునరెడ్డి, మెట్టు కృష్ణారెడ్డి, తవనం రఘురాం, కుందురు చిన్నరాములు, మెట్టు వెంకటరెడ్డి, గాలి రంగారెడ్డి, తారకసాయి తదితరులు ఘన స్వాగతం పలికారు. జెడ్పీటీసీ వెన్న ఇందిర హనుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు పి.బాలయ్య, మీరయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, జాన్‌రత్నం, గుమ్మా రాజేంద్రప్రసాద్, షాజహాన్, ఎంపీటీసీలు పార్వతీ రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, వెలుగొండారెడ్డి, డి. భాస్కర్‌రెడ్డి, శేషయ్య, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## మద్యం అక్రమ నిల్వలను గుర్తించండి



గిద్దలూరు: సిబ్బందితో మాట్లాడుతున్న డీసీ హేమంత్ నాగరాజు

గిద్దలూరు రూరల్: మద్యం అక్రమ నిల్వలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సెబ్ నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు ఆదేశించారు. స్థానిక సెబ్ స్టేషన్‌ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అక్రమ మద్యం కేసులు నమోదైన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా తరలించే మద్యంపై చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సెబ్ సీఐ కొండారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మార్కాపురం: లిక్కర్ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఈబీ నోడల్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురం మార్కాపురం ఎస్ఈబీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, అనుమానిత ప్రదేశాల్లో దాడులు నిర్వహించి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, అనధికార మద్యాన్ని స్వాధీనం చేసుకుని నేరస్థులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని ఆదేశించారు. దీంతో పాటు అక్రమ మద్యం నిల్వల గొడౌన్‌లపై దృష్టిసారించి దాడులు చేయాలన్నారు. పాత నేరస్థులపై బైండోవర్ కేసులు నమోదు చేసి పెండింగ్ వాహనాలు త్వరగా డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. వచ్చే ఎన్నికల్లో మద్యం ప్రభావం లేకుండా సమర్థంగా విధులు నిర్వర్తించాలన్నారు. సెబ్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాయ మాటలకు మోసపోకండి



ఓట్లు అభ్యర్థిస్తున్న వరలక్ష్మమ్మ

పొదిలి: చంద్రబాబు మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు బంధువులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. వరలక్ష్మమ్మ మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా పాలన సాగిస్తున్న జగనన్నకు, మహిళలు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలని కోరారు. బూటకపు వాగ్దానాలతో మరోసారి వంచించటానికి జనం ముందుకు మాయా మేనిఫెస్టోను చంద్రబాబు తెచ్చారన్నారు. జగనన్న చెప్పిండంటే చేస్తాడని, చంద్రబాబు చెప్పాడంటే మరుస్తాడనే నానుడి జనాల్లో బాగా పాతుకపోయిందన్నారు. మరోసారి జగనన్నను సీఎం చేసుకోవటం ద్వారా రెట్టింపు సంక్షేమం పొందొచ్చన్నారు. పొరపాటున చంద్రబాబు సీఎం అయితే పథకాలన్నీ రద్దు చేస్తారన్నారు. పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ ప్రచార కార్యక్రమంలో పలు చోట్ల మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్సార్ కుటుంబం చేసిన మేళ్లు మరవవద్దన్నారు. జగనన్నకు తోడుగా ఉండటం ద్వారా మైనారిటీలు మరింత సంక్షేమం పొందొచ్చన్నారు. మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి, కుమార్తె సౌజన్య, కోడలు అనూష, మాజీ ఎంపీటీసీ గౌసియా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ హయాంలోనే మైనార్టీల సంక్షేమం



ప్రచారంలో షంషీర్, ఇస్మాయిల్, వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందు వరుసలో ఉంచారని ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపు కోసం మంగళవారం రాత్రి పట్టణంలోని 4వ వార్డు, చిన్న మసీదు, కోనేరు గడ్డ ప్రాంతాల్లో ఆయన పర్యటించి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా తదితరులతో కలిసి ప్రచారం చేశారు. మతతత్వ పార్టీలను, వారి మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ముస్లింల అభ్యున్నతికి చేసింది ఏమీలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అమలు చేసిన ముస్లిం రిజర్వేషన్‌లను వైఎస్ జగన్ కొనసాగిస్తూ మైనార్టీ విద్యార్థుల సంక్షేమానికి సహకారం అందించారన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లతో విద్య, ఉద్యోగాల్లో చాలామంది లబ్ధి పొందారన్నారు. మతతత్వ పార్టీలు అధికారంలోకి వస్తే ముస్లింలు ఇబ్బందులు పడతారన్నారు. ప్రతి ఒక్క ఓటరూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి కరీంబాషా, సామాజిక ఉద్యమకారుడు నజీర్ అహ్మద్, కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ, కో ఆప్షన్ సభ్యులు అమిరుల్లాఖాన్, ఫరతుల్లా, మునీర్, కరిముల్లా, షాదీఖాన చైర్మన్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్

కొనకనమిట్ల: ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండటంతో గ్రామాల్లో బోర్లలో నీరు అడుగంటి నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ నీటి సరఫరా ఏర్పాట్లకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మంచి నీరు, వైద్యంపై సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించి 35 గ్రామాల్లో నీటి సమస్య ఉందని గుర్తించి అక్కడ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అన్నీ గ్రామాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని సభ దృష్టికి తెచ్చారు. కొనకనమిట్ల, గొట్లగట్టు ప్రభుత్వ వైద్యశాలల డాక్టర్లు ఎస్పీ బాలయ్య, నరేంద్రలు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యశాలల ఏఎన్ఎంలు, ఆశా, సూపర్‌వైజర్లతో గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కలిపిస్తున్నామన్నారు. ఎంపీడీఓ సుగుణమ్మ మాట్లాడుతూ ఈ నెల పింఛన్లను లబ్ధిరుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈఓపీఆర్డీ జనార్దన్, పీఆర్ ఏఈ నిరంజన్, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, ప్రసన్న, సరిత, పలువురు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### జగనన్నను సీఎం చేసుకుందాం..



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి అరుణారెడ్డి

అర్థవీడు (బేస్తవారిపేట): మండలంలోని వెలగలపాయ, గన్నెపల్లె, బొమ్మిలింగం, రంగాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణరెడ్డి బుధవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. జగనన్న ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాయని, వైఎస్సార్ సీపీకి ఓటేసి జగనన్నను సీఎం చేసుకుందామని ఓటర్లను కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు కేశవరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఏరువకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు గోదేశి రమణమ్మ, నాగిరెడ్డి, బాబు, మాజీ సర్పంచ్ మౌలాలీ, ఉప సర్పంచ్‌చాంద్,నాయకులు, పాల్గొన్నారు.

### ఘనంగా మేడే ఉత్సవాలు



మేడే ఉత్సవాల్లో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

మార్కాపురం టౌన్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురంలో బుధవారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సీపీఐ, సీపీఎం కార్యాలయాల వద్ద జెండాలను ఆయా పార్టీల నాయకులైన నాసరయ్య, కాశిం, రఫీ, సోమయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొస్తుందని విమర్శించారు. రైల్వే, ఎల్ఐసీ, విశాఖ ఉక్కు, హిందూస్థాన్ పెట్రోలియం తదితర సంస్థలను నష్టాల పేరుతో అదానీ, అంబానీలకు ధారదత్తం చేస్తోందన్నారు. కూరగాయల మార్కెట్, ప్రభుత్వ జనరల్ వైద్యశాల, తదితర ప్రాంతాలలో జెండాలను ఆవిష్కరించారు. ఆయా యూనియన్‌ల నాయకులు జవ్వాజి రాజు, కొండయ్య, రూబెన్, రాముడు, నగేష్, ఎస్‌కె ఖాశీంలు జెండాలు ఎగురవేశారు.

### గ్రామాల్లో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక దళం

పొదిలి: మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటు వేసుకునేలా చర్యలు చేపట్టనున్నట్లు ఎస్సై కోటయ్య కోరారు. కుంచేపల్లి, అక్కచెరువు, ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల్లో ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ చేశామన్నారు.

### ఇంటింటా సంక్షేమ పథకాలు



రాచర్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పద్మారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

రాచర్ల: ఇంటింటా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అక్క పద్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం రాచర్ల బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలను ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. రాచర్ల, కాలువపల్లె సర్పంచ్‌లు సగినాల రాయలమ్మ, మీనిగ నారామణమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, మాజీ సర్పంచ్ సాదుల పాపిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, సూర పాండురంగారెడ్డి, యల్లా రంగస్వామి, ఎస్.పాండురంగారెడ్డి, యల్లా చంద్ర, సగినాల సాయిలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

## చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మవద్దు

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధపు హామీలను ప్రజలు ఒక్కసారి నమ్మి మోసపోయారని, మళ్లీ నమ్మవద్దని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని ముత్రాసుపల్లె గ్రామంలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పలు గ్రామాల్లో పర్యటిస్తూ వైఎస్సార్ సీపీ మానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఐదేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కులమతాలు, రాజకీయాలకు అతీతంగా నిజమైన ప్రతి లబ్ధిదారుడిని గుర్తించి సంక్షేమాన్ని అందించామని తెలిపారు. గత మానిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు కామూరి రమణరెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, మౌలాలీ, సుభానీ, తిరుమలరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రామనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, హటేల్‌పీరా, ప్రదీప్, నారాయణరెడ్డి, జనార్దన్‌నాయుడు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా



మస్తాన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ కుటుంబాలు



శ్రీలత సమక్షంలో పార్టీలో చేరిన ఏబీఎం, ఎస్పీజీ పాలెం వాసులు

మార్కాపురం రూరల్: పట్టణంలోని 14వ వార్డుకు చెందిన 10 కుటుంబాల్లోని సుమారు 50 మంది బుధవారం టీడీపీని విడిచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీలో చేరిన ప్రభాకర్, లక్ష్మయ్య, గౌస్‌బాషా, దుర్గారావు తదితరులు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధానంగా అన్నా రాంబాబు గెలుపునకు ఇంటింటా తిరిగి ప్రచారం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసేలా చూస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, పాపారావు, వెంకటయ్య పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని జెన్నివారిపల్లెలో 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కుండువాలు కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మాజీ సర్పంచ్ కొండా వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మల్లెల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సొంతగూటికి వార్డు మెంబర్**

కొమరోలు: మండలంలోని రాజుపాలెం పంచాయతీ పరిధి ద్వారకచర్ల వైఎస్సార్ సీపీ మద్దతు వార్డుమెంబర్ మస్తాన్ ఆ పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో బుధవారం సొంతగూటికి చేరారు. వార్డు మెంబర్ మస్తాన్ ఇటీవల టీడీపీలో చేరగా మళ్లీ రాజుపాలెం గ్రామ సర్పంచ్ హటేల్‌పీరా ఆధ్వర్యంలో తన వర్గం సభ్యులతో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంభం: కంభం పంచాయతీ పరిధిలోని ఏబీఎం పాలెం, ఎస్పీజీ పాలెంలో బుధవారం సాయంత్రం 40 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ విజయానికి తమవంతు సహకారం అందిస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

## వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

- పట్టణంలో కౌన్సిలర్‌ల విస్తృత ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న శేషయ్య, నాయకులు

మార్కాపురం: ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని కౌన్సిలర్‌లు ఆయా వార్డుల్లో బుధవారం విస్తృత ప్రచారం చేశారు. పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, 26, 34, 35 బ్లాకుల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. 5వ వార్డులో పార్టీ నాయకులు కురాటి చెన్నకేశవులు, అంబడిపూడి రవికుమార్, 11వ వార్డులో ఉత్తమ్‌కుమార్, 16వ వార్డులో హర్షిత, 7వ వార్డులో కొత్త కృష్ణ, 18వ వార్డులో కరిముల్లా, 22లో కె.రామలక్ష్మమ్మ, 19వ వార్డులో రంగలక్ష్మమ్మ, 23లో దూదేకుల ప్రసాద్, 27లో నగేష్‌కుమార్, 32లో షెక్షావలి, 24లో బుశ్శెట్టి నాగేశ్వరరావు, 1వ వార్డులో మారంరెడ్డి పుష్పలత, గుంటక వెంకటరెడ్డి, యక్కలి హనుమంతరావు, చిన్న వీరారావు, నరసింహారావు తదితరులు ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.